# PRESS CLIPPING

**VIKRAM SOLAR**

DATE: 15th April, 2017 PUBLICATION: Andhra Jyoti PAGE NO.: 13

ఆంధ్రజ్యోతి

# విక్రమ్ సోలార్ విద్యుత్ ప్రాజెక్ట్ ప్రారంభం

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్) : ఆంధ్రప్రదేశ్‌లోని తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ)తో కలిసి ఏర్పాటు చేసిన 10 మెగావాట్ల విద్యుదుత్పత్తి సామర్థ్యం గల సౌర విద్యుదుత్పత్తి ప్లాంట్‌ను ప్రారంభించినట్లు విక్రమ్ సోలార్ వెల్లడించింది. ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యం (పీపీపీ)లో టీటీడీ, విక్రమ్ సోలార్ ఈ ప్రాజెక్ట్‌ను అభివృద్ధి చేశాయి. చిత్తూరు జిల్లాలో టీటీడీకి చెందిన 67 ఎకరాల విస్తీర్ణంలో ఈ సౌర విద్యుత్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసినట్లు విక్రమ్ సోలార్ తెలిపింది. పది మెగా వాట్ల విద్యుత్‌ను పూర్తిగా టీటీడీ వినియోగించుకోనుందని, దీని ద్వారా దేవాలయం 4.5 కోట్ల రూపాయల వరకు ఆదా చేయగలుగుతుందని పేర్కొంది. ఇపీసీ ప్రాజెక్టుల నిర్వహణలో దశాబ్ద కాలం నుంచి ఉన్న విక్రమ్ సోలార్.. ఈ ప్రాజెక్ట్‌ను పూర్తి చేయటంతో మరో మైలురాయిని చేరుకుందని సంస్థ మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓ జ్ఞానేష్ చౌదరి అన్నారు. ఈ ప్రాజెక్ట్‌తో భారత్‌లో కంపెనీ విద్యుదుత్పత్తి సామర్థ్యం 305 మెగావాట్లకు చేరుకుందని చెప్పారు.

| | |
|---|---|
| EDITION | Andhra Pradesh |
| MEDIA | Print |
| LANGUAGE | Telugu |